PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 05-11-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :60 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083

తెల్లవారక ముందే తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన ఆర్టీసీ బస్సు ప్రయాణం మధ్యలోనే విషాదకర మలుపు తీసుకుంది. చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ గేట్ వద్ద కంకరతో నిండిన టిప్పర్ వేగంగా దూసుకొచ్చి బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు డ్రైవర్లు సహా 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 మందికి గాయాలు కాగా, వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది




# నెత్తురోడిన రహదారి

**ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్.. 19 ప్రాణాలు బలి**

- తెల్లవారక ముందే ఘోర ప్రమాదం - నిద్రలోనే మృతి చెందిన ప్రయాణికులు
- కంకర టిప్పర్ బస్సుపై ఒరిగిపడి 8 వరుసల సీట్లు నుజ్జునుజ్జు
- ఇద్దరు డ్రైవర్లు సహా 19 మంది మృతి, 25 మందికి గాయాలు
- గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమం
- కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో చేవెళ్ల దవాఖానలో కన్నీరుమున్నీరు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షలు,
- ఆర్టీసీ రూ.2 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా
- ప్రధానమంత్రి మోదీ, సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04** తాండూరు డిపోకు చెందిన బస్సు (టీఎస్ 34టీఏ 6354) తెల్లవారుజామున 4.30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్ బయలుదేరింది. మార్గమధ్యంలో మరికొందరు ఎక్కడంతో ప్రయాణికుల సంఖ్య 70 దాటింది. చేవెళ్ల-వికారాబాద్ హైవేపై ఎదురుగా వచ్చిన కంకర టిప్పర్ (టీజీ 06టీ 3879) బస్సును బలంగా ఢీకొట్టడంతో టిప్పర్ బస్సుపై ఒరిగిపోయింది. కంకర మొత్తం బస్సులోకి జారిపడడంతో కుడివైపు ఎనిమిది వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం తెల్లవారుజామున జరగడంతో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉన్నారు. ఢీకొట్టిన వెంటనే బస్సులోకి కంకర జారిపడడంతో కొందరు ఊపిరాడక చనిపోయారు. కొందరికి తీవ్రగాయాలు కాగా, మరికొందరు బస్సు లోపల చిక్కుకుపోయారు. డ్రైవర్లు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తాండూరుకు చెందిన 12 మంది మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక 10 నెలల చిన్నారి ఉన్నారు. తాండూరులోని ట్రావెల్స్ యజమాని ఎల్లయ్యగౌడ్ ముగ్గురు కూతుళ్లు ం నందిని, సాయిప్రియ, తనూష

(మిగతా 2వ పేజీలో)





## ఏ డబ్ల్యు ఎస్‌కు తెలంగాణ ప్రభుత్వం

# పూర్తి సహకారం.

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి, ప్రస్తుతం కొనసాగుతున్న డేటా సెంటర్ ప్రాజెక్టులు, తెలంగాణలో ఏ డబ్ల్యు ఎస్ విస్తరణ ప్రణాళికలపై చర్చలు జరిపింది.

ఈ ప్రతినిధి బృందంలో కెర్రీ పర్సన్, వైస్ ప్రెసిడెంట్ ( ఏ డబ్ల్యు ఎస్ గ్లోబల్ ఆపరేషన్స్ అండ్ డేటా సెంటర్ డెలివరీ)బీ విక్రమ్ శ్రీధరన్, డైరెక్టర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ పాలసీ, ఏ డబ్ల్యు ఎస్)బీ అనురాగ్ ఖిల్నాని, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ డెలివరీ) తదితర సీనియర్ అధికారులు ఉన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ పెట్టుబడులు, విస్తరణ కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.



# బీజేపీ గెలుపే ఖాయం

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ కింగ్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



# పాక్ చైనా అణుపరీక్షలు చేస్తున్నాయి

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన**

# ఒక్కసారి చాన్స్ ఇచ్చినా చాలు రాష్ట్రం దారితప్పింది : కేటీఆర్



- బోరబండ రోడ్ షోలో సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు
- కారు గెలిస్తేనే పేదల ఇళ్ల మీద బుల్డోజర్ ఆగుతుంది
- రేవంత్ ఢిల్లీకి కోట్ల రూపాయలు పంపుతాడు, పేదలకు పైసా ఇవ్వడు
- ఒక్కసారి అవకాశం ఇచ్చి చాలు, రాష్ట్రం దెబ్బతిన్నది

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డిపై దాడి చేశారు. సోమవారం రాత్రి బోరబండలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ, “కారు గుర్తును గెలిపించకపోతే పేదల ఇళ్ల మీద బుల్డోజర్ మళ్లీ దూసుకువస్తుంది. కారు గెలిస్తేనే ప్రజలకు రక్షణ ఉంటుంది,” అని ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం కుర్చీ కాపాడుకునేందుకే రాహుల్‌గాంధీకి వందల కోట్లు పంపుతున్న రేవంత్‌రెడ్డి, కానీ పేదల సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కేటాయించడం లేదు,” అని కేటీఆర్ విమర్శించారు. “ఒక్క ఛాన్స్ అని

(మిగతా 2వ పేజీలో)

# పరిశోధనాభివృద్ధికి కొత్త దిశ

**ప్రధాని మోదీ చేతులమీదుగా రూ.1 లక్ష కోట్ల ఆర్‌అండ్‌డి- ఇన్నోవేషన్ ఫండ్ ప్రారంభం**



# నెత్తురోడిన రహదారి

హైదరాబాదుకు బయల్దేరి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం కుటుంబాన్ని ముంచెత్తింది.



**సహాయక చర్యలు, కన్నీరుమున్నీరైన దవాఖాన**

స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, రెస్క్యూ బృందాలు చేరుకొని టిప్పర్‌ను క్రేన్ సాయంతో తొలగించాయి. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఆవరణలో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. కలెక్టర్ నారాయణరెడ్డి పర్యవేక్షణలో పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాలను స్వగ్రామాలకు తరలించారు.

**ప్రభుత్వం, ఆర్టీసీ, కేంద్రం నుంచి పరిహారం**

ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఆర్టీసీ నుండి రూ.2 లక్షలు, ప్రధానమంత్రి మోదీ ప్రకటించిన పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరణించిన వారికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందించనున్నారు.

**నేతల పరామర్శ**

మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు చేవెళ్ల ఆసుపత్రిని సందర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. తాండూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి తదితరులు కూడా సంతాపం తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేసీఆర్ మాట్లాడుతూ, "ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ గెలుపే ఖాయం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ కింగ్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ కేవలం కింగ్ మేకర్‌గా కాకుండా, కింగ్‌గా నిలుస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల కంటే భిన్నంగా ఈసారి త్రిముఖ పోటీ నెలకొన్నందున, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాలకు బీజేపీ కొత్త దిశ చూపబోతోందని తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన కార్యకర్తలు, అనుచరులు కూడా బీజేపీకి మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉప ఎన్నికను పాకిస్తాన్‌తో ముడిపెట్టడంపై ప్రశ్నించిన కిషన్‌రెడ్డి, "కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు తప్ప ఇంకేం ఇచ్చింది?" అని విమర్శించారు. సంక్షేమ పథకాలు ఆపేస్తామనే సీఎం బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

**"కాంగ్రెస్‌పై ప్రజల నమ్మకం కరిగిపోయింది"**

ఆరు గ్యారంటీలు, వందల హామీలు అమలు చేయలేకపోయిన రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మడం అసాధ్యమన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని కేటీఆర్ కలలు కంటున్నారంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో ఆధారం కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఉచిత బస్సులు మహిళలకు విండో షాపింగ్‌కే ఉపయోగపడుతున్నాయని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన పతన దశలో ఉందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**జనగణన షెడ్యూల్ ప్రకటించారు**

దేశవ్యాప్తంగా జనగణన ఏప్రిల్ 1, 2026న ప్రారంభమై 2027 ఫిబ్రవరి 28న ముగుస్తుందని సెన్సస్ కమిషనర్ వెల్లడించారని ఆయన తెలిపారు. తొలి దశలో ఇళ్ల వారీగా వివరాలు, తదుపరి కులాల వారీ డేటా సేకరణ జరగనుందని చెప్పారు. సమాచారం పంపించేందుకు డిజిటల్ సదుపాయం కూడా ఉంటుందని వివరించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో కూడా ఉప ఎన్నిక జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫోన్‌ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని తెలిపారు. ప్రైవేట్ కాలేజీలకు ప్రభుత్వం తక్షణమే రూ.600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# 'ఫ్యామిలీ బిజినెస్'గా భారత రాజకీయాలు ::: శశిథరూర్



న్యూఢిల్లీ: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ భారత రాజకీయలపై కీలక వ వ్యాఖ్యలు చేశారు.'భారత రాజకీయాలు ఒక కుటుంబ వ్యాపారం' అనే వ్యాసంలో వంశపార్యంపర్యంగా వస్తున్న రాజకీయ అధికారం, నాయకత్వ సంస్కృతిపై కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. అంతేకాదు ఈ ధోరణి భారత ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పును కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ నేతగా కాంగ్రెస్ పై స్పష్టమైన విమర్శలు చేయడం చర్చకు దారి తీసింది. దశాబ్దాలుగా, ఒకే కుటుంబం భారత రాజకీయాలపై ఆధిపత్యం చెలాయించింది అంటూ కాంగ్రెస్ వారసత్వం రాజకీయాలపై విమర్శలనెక్కుపెట్టారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చరిత్రలో గొప్ప ?ప్రభావం ఉన్నప్పటికీ స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ .రాజీవ్ గాంధీ, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ,ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాలతో సహా నెహ్రూ-గాంధీ వంశానికి జన్మతః హక్కుగా ఉండిపోయింది. క్రమంగా ఈ ఆలోచన ప్రతి పార్టీలోనూ, ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి స్థాయిలోనూ భారత రాజకీయాల్లోకి చొచ్చుకుపోయిందంటూ వ్యాఖ్యానించారు. భారత రాజకీయాలు కుటుంబ వ్యాపారంగా మారాయి, ఇక్కడ నాయకత్వం జన్మతః హక్కుగా పరిగణించబడుతోంది' అని అభిప్రాయపడిన శశి థరూర్ వంశపారంపర్యంగా సంక్రమించే రాజకీయ అధికారం పాలన , జవాబుదారీతనాన్ని దెబ్బతీస్తుందని వాదించారు. ఎందుకంటే ఈ విధంగా ఎంపికైన నాయకులు తరచుగా ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సవాళ్ల నుండి డిస్‌కనెక్ట్ చేయబడతారని విమర్శించారు. మమతా బెనర్జీ ,,మాయావతి వంటి ప్రత్యక్ష వారసులు లేని మహిళా రాజకీయ నాయకులు కూడా మేనల్లుళ్లను తమ వారసులుగా ఎంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్ట్ సిండికేట్‌లో ప్రచురించిన ఈ వ్యాసంలో శశి థరూర్, భారతీయ రాజకీయ రంగంలో రాజకీయ నాయకత్వం జన్మతః హక్కు అనే ఆలోచన స్థిరపడిపోయిందని, ఇది గ్రామ సభల నుండి పార్లమెంటు అత్యున్నత స్థాయి వరకు భారత పాలనలో ఇదే ధోరణి లోతుగా అల్లుకుపోయిందన్నారు. కానీ రాజకీయ వారసులే పాలనకు సరిపోతారనే విశ్వాంస పాతుకుపోయిందనీ. దీని పాలన నాణ్యత తప్పనిసరిగా దెబ్బతింటుందని థరూర్ రాసుకొచ్చారు. భారతదేశం రాజవంశాన్ని మెరిటోక్రసీగా మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దీనికి ప్రాథమిక సంస్కరణలు అవసరం, చట్టబద్ధంగా తప్పనిసరి చేసిన పదవీకాల పరిమితులను విధించడం మొదలు, అర్థవంతమైన అంతర్గత పార్టీ ఎన్నికలు దాకా మెరిట్ ఆధారంగా నాయకులను ఎన్నుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడానికి, అధికారం ఇవ్వడానికి సమిష్టి కృషి కావాలన్నారు. భారత రాజకీయాలు కుటుంబ సంస్థగా ఉన్నంత కాలం, 'ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే' అనే నిజమైన ప్రజాస్వామ్య కల పూర్తిగా సాకారం కాబోదని ఆయన చెప్పారు. కాగా సీనియర్ కాంగ్రెస్ నేతగా ఆయన ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీపైనే తన విమర్శలను ఎక్కుపెట్టడం చర్చకు దారి తీసింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గతంలో ఆయన గతంలో పోటీని దృష్టిలో ఉంచుకునే ఈ వ్యాఖ్యలు చేసినట్టు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.



# ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేయడం మా ధ్యేయం

పేర్కొన్నారు. మొత్తం రూ.4,600 కోట్ల వ్యయంలో ప్రాజెక్టును పూర్తి చేయనున్నట్లు వివరించారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఆయన మరణం తర్వాత నిలిచిపోయిందని సీఎం తెలిపారు. "కాంగ్రెస్ హయాంలో 30 కి.మీ. సొరంగం నిర్మాణం పూర్తయింది. కానీ బీఆర్ఎస్ పదేళ్లలో 10 కి.మీ. కూడా పూర్తి కాలేదు, అని విమర్శించారు. "ప్రాజెక్టు పూర్తయితే కాంగ్రెస్‌కి పేరు వస్తుందనే భయంతో కేసీఆర్ పనులు ఆపేశాడు, అని రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్టుల పేరుతో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఒక్క పనీ పూర్తికాలేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే పరిమితి విధించేలా కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలు చేయడం వల్ల రాష్ట్రం నీటి హక్కులు కోల్పోయిందని రేవంత్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్‌లలో ప్రజల హక్కుల కోసం వాదిస్తున్నదన్నారు. 'ఈసారి పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఎప్పటికీ సాధ్యం కాదు, అని సీఎం స్పష్టం చేశారు. తాను పాలమూరు జిల్లా, ఉత్తమ్ నల్లగొండ జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రాజెక్టు పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించే సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు దేశంలోనే ప్రత్యేకమని రేవంత్ వివరించారు. దీని ద్వారా నల్లగొండ జిల్లాలో 30 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు లభిస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, "ఎస్ఎల్‌బీసీ తక్కువ ఖర్చుతో అత్యధిక ప్రయోజనం కలిగించే ప్రాజెక్టు అని అన్నారు. సొరంగ తవ్వకానికి రక్షణ దళ నిపుణుల సేవలను వినియోగిస్తున్నామని చెప్పారు. కల్నల్ పరీక్షిత్ మెహ్రా, హర్‌పాల్‌సింగ్‌లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమించామని వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, "సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్న ప్రాజెక్టు కావడంతో ఇది విజయవంతం అవుతుందనే నమ్మకం ఉంది అన్నారు. టీబీఎం పరికరాల కొనుగోలు కోసం అమెరికా వెళ్లినట్లు తెలిపారు. ఎన్జీఆర్ఐ డైరెక్టర్ ప్రకాశ్‌కుమార్, చీఫ్ సైంటిస్ట్ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, బాలునాయక్, ఇంజినీర్లు విజయ్‌భాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాక్ చైనా అణుపరీక్షలు చేస్తున్నాయి
## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన

వాషింగ్టన్: దశాబ్దాల క్రితంనాటి తొలితరం అణుబాంబు ధాటికే హిరోషిమా, నాగసాకి నగరాలు తుడిచిపెట్టుకుపోయిన దారుణోదంతాలను చవిచూసిన ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో చెడువార్తను మోసుకొచ్చారు. గత ఒడంబడికలను బుట్టదాఖలుచేస్తూ ఇకపై తాము అణుపరీక్షలు చేపడతామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. తాము మాత్రమే అణుపరీక్షలు చేయట్లేమని, ఇప్పటికే పాకిస్తాన్, చైనా ఈ పని మొదలెట్టాయని ఆయన కొత్త విషయం చెప్పారు. సీబీసీ న్యూస్ ఛానల్ వారి నోరా ఓ డేనియల్ ఇంటర్వ్యూలో ట్రంప్ పలు విషయాలను వెల్లడించారు. " రష్యా అణు పరీక్షలు చేస్తోంది. చైనా తక్కువేం తినలేదు. అదికూడా అణుపరీక్షలు చేస్తోంది. ఈ విషయాన్ని అవి బహిరంగంగా చెప్పట్లేవు. మేం అలా కాదు. మేం అన్నీ చెప్పేస్తాం. అమెరికా సైతం అణుపరీక్షలు చేయబోతోంది. ఎందుకంటే వాళ్లంతా చేస్తున్నారుగా. ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలు చేసేసింది. పాకిస్తాన్ ఇప్పుడు చేస్తోంది" అని ట్రంప్ చెప్పారు. " కొన్ని దేశాలు తమ అణు పరీక్షల వివరాలను బహిర్గతంచేయట్లేవు. ఆ అణుపరీక్షలు భూగర్భంలో జరుగుతున్నాయో. దాంతో అవి ఎప్పుడు ఎక్కడ జరుగుతున్నాయో ఎవరికీ తెలీవు. కేవలం సూక్ష్మస్థాయిలో ప్రకంపనలు మాత్రమే వస్తాయి. ఈ నేపథ్యంలో అమెరికా పరీక్షలు జరపడం సబబే" అని ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. "అణ్వాయుధాలను తయారుచేశాక వాటిని పరీక్షించకుండా ఉంటే ఎలా? అవి పనిచేస్తున్నాయో లేదో తెలియాలంటే పరీక్షించాలి కదా. అయినా ఇతర దేశాలు అణుపరీక్షలు జరుపుతూ అణ్వస్త్రాలను పెంచుకుంటున్నాయి. అమెరికా సైతం తగు నిల్వలను సముపార్జించాలి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చైనా, పాక్‌లు కొత్తగా అణుపరీక్షలు జరుపుతోందన్న ట్రంప్ వ్యాఖ్యలతో సరిహద్దున పొరుగుదేశంతో భారత్‌కు అణుముప్పు పెరిగిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటికే భారత్ కంటే అత్యధికంగా చైనా వద్ద ఏకంగా 600 అణ్వాయుధాలు ఉన్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 1,000కి చేరుకోనుంది. పాకిస్తాన్ వద్ద 170 అణ్వాయుధాలున్నాయి. భారత్ వద్ద 180 అణువార్‌హెడ్‌లు ఉన్నాయి. అంతర్జాతీయ అధికారిక రికార్డ్‌ల ప్రకారం రష్యా 1990తర్వాత అణుపరీక్షలు జరపలేదు. చైనా 1996 తర్వాత, భారత్ 1998 మే తర్వాత అణుపరీక్షలు చేయలేదు.


## పరిశోధనాభివృద్ధికి కొత్త దిశ
## ప్రధాని మోదీ చేతులమీదుగా
## రూ.1 లక్ష కోట్ల ఆర్‌అండ్‌డి-ఇన్నోవేషన్ ఫండ్ ప్రారంభం

న్యూఢిల్లీ: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్‌ను ప్రపంచ ముందంజలో నిలబెట్టే లక్ష్యంతో రూ.1 లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి మరియు ఆవిష్కరణ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించి, ఆధునిక పరిశోధనలకు దారితీయడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సమ్మిట్‌లో ఈ నిధిని ప్రారంభించిన మోదీ, దేశ భవిష్యత్తుకు ఇది కీలక మలుపు అవుతుందన్నారు. "భారత్ శాస్త్రసాంకేతిక రంగంలో మహాశక్తిగా ఎదగాలి," అని ప్రధాని మోదీ అన్నారు. ప్రైవేట్ పరిశోధనలకు ప్రోత్సాహం, విధానాల్లో విప్లవాత్మక సంస్కరణలు ఈ దిశగా కీలకమని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన పరిణామాల నడుమ భారత్ తన ఆవిష్కరణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుకోవాలన్నారు. లక్ష కోట్ల మూలనిధి సృష్టించడం ద్వారా ప్రభుత్వం పరిశోధనలకు విస్తృత వేదిక కల్పించిందని, ఇది ప్రజలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. ఆహార భద్రతతో పాటు పోషక భద్రతపై కూడా శాస్త్రవేత్తలు దృష్టిపెట్టాలని ప్రధాని సూచించారు. సేంద్రీయ వ్యవసాయానికి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఆవిష్కరణలను అభివృద్ధి చేయాలని కోరారు. జన్యు వైవిధ్యాన్ని ఉపయోగించి నూతన ఔషధాలు, శుద్ధ ఇంధన సాంకేతికతలు రూపకల్పన చేయగల సామర్థ్యం భారత్‌కుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంతటి భారీ నిధిని తొలిసారిగా అత్యంత క్లిష్టమైన, ప్రభావవంతమైన పరిశోధన ప్రాజెక్టులకు కేటాయిస్తున్నామని మోదీ తెలిపారు. ప్రైవేట్ రంగ పరిశోధనలను ఉత్సాహపరచడం, నియంత్రణల సరళీకరణ ద్వారా కొత్త ఆవిష్కరణ వాతావరణాన్ని విస్తరించడం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఒక్కసారి చాన్స్ ఇచ్చినా చాలు రాష్ట్రం దారితప్పింది : కేటీఆర్

మోసం చేసి వచ్చిన ప్రభుత్వం రెండేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. ఒక్క అవకాశం ఇచ్చినందుకే రాష్ట్రం స్తంభించింది, ఇంకో అవకాశం అడగడానికి సిగ్గు లేదా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గాన్నీ మోసం చేసిందని, రైతులు, కూలీలు, యువత అందరూ నష్టపోయారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నంబర్‌వన్ స్థాయి నుంచి అట్టర్‌ఫ్లాప్‌గా మారింది. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే కాంగ్రెస్ పాలన ఫలితం," అని మండిపడ్డారు. "రౌడీయిజం, దౌర్జన్యాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజలను భయపెడుతోంది. ఈ జూబ్లీహిల్స్ నుంచే ఆ అరాచకానికి ముగింపు పలకాలి," అని పిలుపునిచ్చారు. కేటీఆర్ హామీ ఇస్తూ, "బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ నిలిపేసిన పథకాలను మళ్లీ అమలు చేయిస్తాం," అన్నారు. "నిరుద్యోగులు తమ హక్కులు అడిగితే అరెస్టులు చేస్తున్నారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ప్రజా డబ్బు లూటీ చేస్తున్నారు," అని విమర్శించారు."రాహుల్‌గాంధీ మితా మాటలు చెబుతాడు కానీ చేయేది ఏమీ లేదు. హిట్లర్‌లాంటి నేతలను ప్రజలు గద్దె దించారు, రేవంత్ ఎవరు?" అని ప్రశ్నించారు. "కులమతాలకు అతీతంగా ప్రజలు కేసీఆర్‌నే తమ నాయకుడిగా కోరుకుంటున్నారు," అని కేటీఆర్ అన్నారు. రేవంత్ పాలనపై ఉర్దూ కవితలతో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజల్లో ఉత్సాహం నింపుతూ, 'రేపు మీ బోరబండ మీద బుల్డోజర్ రాకూడదంటే కారుకే ఓటేయండి. మీ కోసం నేనే ముందుంటాను," అని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ ఆత్మహత్య ఘటనను ప్రస్తావిస్తూ, "పార్టీ మారలేదని చెబుతూ ఆయన ఇంటిని కూల్చేశారు. ఇది కాంగ్రెస్ నిరంకుశత్వం," అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

## 'కూటమిలో పప్పు, తప్పు, అప్పు': సీఎం యోగి



దర్భంగా: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బీహార్‌లోని దర్భంగాలో జరిగిన బహిరంగ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్, ఆర్జేడీల పనితీరును దుయ్యబట్టారు. వారి పాలనలో రాష్ట్రంలో ఏమి జరిగిందో గుర్తు చేశారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమిపై విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టిన సీఎం యోగి.. వారి గత పాలనలో పేదలకు ప్రాథమిక అవసరాలు, సంక్షేమ ప్రయోజనాలు అందకుండా పోయాయని ఆరోపించారు. 2005కి ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలోని పేదలు అనారోగ్యానికి గురైతే, వైద్య సదుపాయాలు లేక బాధపడుతూ చనిపోయేవారని అన్నారు. మహాత్మాగాంధీ చెప్పిన మూడు కోతులు కథను గుర్తు చేస్తూ, నేడు ఇండియా కూటమిలో పప్పు, తప్పు, అప్పు అనే మూడు కొత్త కోతులు ఉన్నాయన్నారు. వాటి గుణాలను వివరిస్తూ పప్పు నిజం మాట్లాడలేదని, తప్పు సరైనది చూడలేదని, అప్పు నిజం వినలేదని అన్నారు. ఈ నేతలు ఎన్డీఏ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను చూడలేరు, వినలేరు, మాట్లాడలేరని, అందుకే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని యోగి ఆరోపించారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పత్తి కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిరిసిల్ల ప్రతినిధి**

పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పత్తి కొనుగోళ్లు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీసీఐ, మార్కెటింగ్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. కపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు



కల్పించాలని ఆదేశించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ కార్యాలయాలు, రైతు వేదికల్లో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు సహాయం చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో 42 మంది రైతుల నుంచి 852 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళు ్ల పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 07 మందికి 71,000/- రూపాయల జరిమానా

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిద్దిపేట రిపోర్టర్ రంజిత్ కుమార్**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు సిద్ధిపేట 1st అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 07 మందికి 71,000/- రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే ఒక్కొక్కరికి 10 వేల రూపాయల జరిమానా విధించడం అమల్లోకి రావడం జరిగిందని తెలిపారు కె. ప్రవీణ్ కుమార్ సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# పారిశుధ్య కార్మికులకు అధికారులతో కలిసి కొత్త బట్టలు పంపిణీ చేశారు జిల్లా కలెక్టర్ కె హైమావతి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిద్దిపేట టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**

మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి నిర్వహించారు.


అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులందరితో కలిసి కొత్త బట్టల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో 90 శాతం చెట్లు తొలగింపు పూర్తి, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడం అన్ని జాగ్రత్తలు తీసుకుని తొలగించాలని ఆదేశించారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ బి టి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్న పెట నుండి కొత్తకొండ రోడ్ పనులు మరియు ఇతర భవన



నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాలు హుస్నాబాద్ మండలం లో కూచనపల్లి, మడత అక్కన్న పెట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు డిసెంబర్ చివరకల్ల నిర్మాణం పూర్తి చెయ్యాలి. గాంధీ నగర్, పొట్లపల్లి, బల్లునాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంట తండా, పెద్ద తండా, దుబ్బ తండాబత్తుని వాణి పల్లి భూమి కొరత భూమి కొరత భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీ పి భవనం వేరొక స్థలం గూర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్ లు జనవరి లోపు పూర్తి అయ్యేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ కింద చేపట్టిన పనులు, పి ఎచ్ సి, సబ్సెంటర్ భవన నిర్మాణాలు మరియు పి ఎచ్ సి, సబ్సెంటర్ మేజర్ మైనర్ రిపేర్లు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తి చెయ్యాలి.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం మరియు సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ ఉపకేంద్ర పనులు పురోగతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నాయి కావున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.

# రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దు ఎమ్మెల్యే మదన్ మోహన్




**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వద్ద పొలాల్లో కృషి చేస్తున్న మహిళా రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మొన్నటి వర్షాల వల్ల ధాన్యం తడిసిందని ఎమ్మెల్యే కి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందిస్తూ, రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దు, ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది" అని రైతాంగానికి భరోసా ఇచ్చారు.అలాగే, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వ్యక్తిగతంగా కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతానని తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు కష్టపడి పండించిన పంటకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎల్లారెడ్డి నియోజకవర్గం

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి.. కొమురవెల్లి మాజీ డైరెక్టర్ బచ్చు మురళి చేయూత

- ఆకునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే కొమురవెల్లి (దేవస్థానం) మాజీ డైరెక్టర్ బచ్చు మురళి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆకునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి కుమార్తె వివాహం నిశ్చయమైంది.అయితే, నిరుపేద కుటుంబం కావడంతో వివాహ ఖర్చుల విషయంలో ఆ కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయాన్ని బచ్చు మురళి తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన ఆయన, ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా మరియు పెళ్లి భోజనాల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బచ్చు మురళి మాట్లాడుతూ, "పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం చేయడం మనందరి బాధ్యత అని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుంది" అని అన్నారు.?ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్ కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, బచ్చు మురళి పదవిలో ఉన్నా లేకపోయినా, నిరంతరం ప్రజా సేవలో ఉండటం అభినందనీయమని కొనియాడారు.తమ కుమార్తె వివాహానికి సకాలంలో



స్పందించి, బియ్యం అందించి అండగా నిలిచిన బచ్చు మురళి కి, తిరుపతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఇన్ చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిరిసిల్ల ప్రతినిధి**




ఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్ ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షురాలు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల శ్రీమతి. బి.పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్ధవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు.

ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు %జీ%.శ్రీనివాసరావు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేటలో 1974-75 సంవత్సరంలో 10వ, తరగతి చదువుకొని 50 వసంతాలు గడిచిన సందర్భంగా స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమ బాల్యపు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తాముచదివిన పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం జరిగింది.పాఠశాల విద్యార్థులు రాసిన పద్యాలు, కవితలు పుస్తక ముద్రణ కొరకు ఆర్థిక సాయంచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పాఠశాలలోని బాలకవులను సన్మానించడం జరిగింది.



# తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘానికి ఎన్నికలు జరిపించాలి.

- గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారి కి వినతిపత్రం ఇచ్చిన మనుమయ సంఘం ప్రతినిధులు.



**మేకార్తి దినపత్రిక నవంబర్ 04:**
తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం తాత్కాలిక కమిటీని తక్షణమే రద్దుచేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించాలని కోరుతూ సంఘం గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారిని మనుమయ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం సైనిక్పురి లోని బీసీ కుల సంఘాల జేఏసీ కార్యాలయంలో కుందారం గణేష్ చారిని మనమయ సంఘం ప్రతినిధులు నాగారం భాస్కరాచారి, పుల్లోజు అశోక్ చారి, రాలె బండి విష్ణు చారి, శ్రీనివాస్ చారి, వలబోధి నరసింహ చారి, రాళ్ల బండి భార్గవ చారి, కాసోజు విశ్వనాథం తదితరులు కలిసి ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మనుమయలను కల్పి ఎలక్షన్ జరిపించాలని, విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘానికి ఏ విధంగా ఎన్నికలు జరుగుతున్నాయో ఆ విధంగా జరిగేటట్లు కృషి చేయాలని ముక్తకంఠంతో గణేష్ చారి ని కోరారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ సంఘం పెద్దలతో విచారించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో బిక్కు బిక్కుమని జీవిస్తున్న మనుమయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సంక్షేమ పథకాలను వీరికి అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.


# శంషాబాద్ విమానాశ్రయంలో శృంగేరి పీఠాధిపతులకు ఘన వీడ్కోలు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 ప్రతినిధి**
ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు,తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులుఅనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారద శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులతో తత్కరకమల సంజాతులు జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజులు తెలంగాణ లోని హైదరాబాద్ కొంపల్లి బాసర వేములవాడ అలాగే భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించి మంగళవారం ప్రత్యేక విమానంలో స్వామి వారు శృంగేరి పీఠం బయల్దేరుతున్న నేపథ్యంలో స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ,నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధ కృష్ణ శర్మ,భక్తులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు

# మంత్రి అజారుద్దీన్ కు శాఖల కేటాయింపు





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

MINISTER – ALLOCATION OF BUSINESS – NOTIFIED

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

G.O.MS.No. 217 Dated:04.11.2025.
Read the following:

1. G.O.Ms.No.179, G.A. (Poll.B) Dept., Dated: 09.12.2023.
2. G.O.Ms.No.131, G.A. (Poll.B) Dept., Dated: 11.06.2025.
3. G.O.Ms.No.216, G.A (Poll.B) Dept., Dated: 31.10.2025.
4. From the Prl. Secy. to Governor, Raj Bhavan, Hyderabad, Lr.No.1115/T1/S/2025, Dated: 04.11.2025.

ORDER:

***

The following Notification shall be published in an extra-ordinary issue of the Telangana Gazette, dated the 4th November 2025.

NOTIFICATION

Under Clause (3) of Article 166 of the Constitution of India read with Sub-rule (1) of Rule-5 of the Telangana Government Business Rules and consequent to induction of Sri Mohammad Azharuddin into the Council of Ministers, the Governor of Telangana hereby allocates the following subjects to him with effect from the 4th November 2025.

| | |
|---|---|
| 1. | Public Enterprises (held by Hon'ble Chief Minister) |
| 2. | Minorities Welfare (held by Sri Adluri Laxman Kumar, Hon'ble Minister) |

**మేకార్తి దినపత్రిక**
మైనార్టీ వెల్ఫేర్ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ కేటాయింపు
ఇప్పటి వరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వద్దే ఉన్న మైనార్టీ సంక్షేమ శాఖ
సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ కూడా అజారుద్దీన్ కు కేటాయింపు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

- అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు
- పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 వేములవాడ**
రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ లిజిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే



రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్

- ప్రజలకు సత్వ ర విజిబుల్ పోలీస్ సింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిరిసిల్ల ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,ప్రజలకు మరింత చేరువ



అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై విపరీతంగా పెరిగిన చెట్ల కొమ్మలను కట్ చేసిన మున్సిపల్ మరియు ట్రాఫిక్ పోలీసులు

- రోడ్డు ప్రమాదాల నివారణ రోడ్డు భద్రత చాలా ముఖ్యం
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకుంటున్న చర్యలకు పట్టణ ప్రజలు వ్యాపారస్తులు సహకరించాలి
- సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

**మేకార్తి దినపత్రిక నవంబర్04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ.**
సిపి ఆదేశాల మేరకు నగర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, సిద్దిపేట పట్టణంలో హైదరాబాదు రోడ్డు సిద్దిపేట రోడ్డు న్యూ బస్టాండ్ సమీపంలో రోడ్ల పక్కన విపరీతంగా పెరిగిన చెట్ల కొమ్మల కారణంగా రాత్రివేళ లైట్లు సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సహకారంతో ట్రాఫిక్ పోలీసులు చెట్ల కొమ్మలను తీసివేసి రోడ్లను క్లియర్ చేయడం జరిగింది.




ఈ చర్యతో రాత్రివేళ వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం పోలీస్ కమిషనర్ కమిషనర్ తీసుకుంటున్న ఈ చర్యలను ప్రజలు హర్షిస్తున్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత

- ఐనాపూర్ పాఠశాలకు కుర్చీలు బహుకరించిన అశోక్ గౌడ్, రాము



**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ**
ఐనాపూర్ గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ అవసరాల నిమిత్తం, గ్రామానికి చెందిన దాతలు పచ్చిమట్ల అశోక్ గౌడ్ మరియు అనబోయిన రాము రూ. 20,000/- విలువైన కుర్చీలను పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల కంప్యూటర్ విద్యకు ఈ కుర్చీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాల అవసరాలను గుర్తించి, స్వచ్ఛందంగా విరాళం అందించిన దాతల దాతృత్వం అభినందనీయమని, వారిని ఆదర్శంగా తీసుకుని మరిన్ని దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ విరాళం అందించిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
5

మేకార్తి దినపత్రిక
05-11-2025

# తూరలు వేశారు , రోడ్డు పోయడం మరిచారు

**- ఆదివాసి నాయకులు కన్నెబోయిన నరసయ్య**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**

మండల కేంద్రంలో ఉన్న అంగన్ వాడీ బిసి సెంటర్ ఏరియా వరద ముంపు బాదితుల తరుపున ఆదివాసి సేన నాయకులు, గ్రామ నివాసి కన్నెబోయిన నరసయ్య మాట్లాడుతూ అధికారులు రాజకీయ నాయకులు ఈ మధ్య మా ముంపు ప్రాంత రోడ్డుకు వరలు (తువ్వర్లు) వేయించి మమ్ములను మరిచినట్లున్నారు. ప్రజల కోసం తమ ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారా? లేక



ప్రభుత్వ పాలక ప్రతినిధి స్థినిక నాయకులకు పనిచేస్తున్నారో అర్థం కావడం లేదు కేవలం ప్రజా సమస్యల మీద ఎన్నోసార్లు పత్రికల్లో సమస్యలు ప్రచురితం చేస్తే తప్ప స్పర్శ చలనంలేని ప్రభుత్వం, ప్రభుత్వ పాలక ప్రతినిధులు పాలక నాయకులకు స్పర్శ, చలనం లేదనిపిస్తుంది. ప్రజా సమలపై ప్రభుత్వ పాలకులు స్థానిక నాయకులు చెప్పేది మాత్రం చాంతాడంత అమలు చేసేదిమాత్రం చెప్పుకొనే దాంట్లో చింతాకు పరిమాణం కూడా పొంతనలేదు అని విమర్శించారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులుగా ప్రజల సమస్యల విషయంలో సమస్యల బాధితుల పట్ల నర్లక్ష్యంగా విధి నిర్వహణా బాధ్యతా రహితంగా ఉన్నట్లుగా బాదితులు ఫోన్ కు స్పందన ఉండటం లేదు. రెండు రోజులు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేదు. సర్ దయచేసి ప్రజా సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చేయండి. కేవలం స్థానిక నాయకులు వచ్చినపుడే అధికారి హాజరైతే మాకు అధికారులు ప్రజల కోసం కాదు పాలకుల కోసం అన్నట్లు అనుకోవలసి వస్తుంది. ఇప్పటికైనా స్పందించి అంగన్ వాడీ బిసి సెంటర్ ఏరియా రోడ్డుకు గ్రావెల్ పోయించి సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

# ప్రకృతితో సన్నిహితంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**



పటాన్‌చెరు జె.పి. ఫార్మ్‌లో సేంద్రియ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యూరోకిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొని సేంద్రియ పద్ధతుల్లో పంటల పెంపకం, సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యం మహేష్ గారిని మాదిరి ప్రిథ్వీరాజ్ గారు అభినందించారు. విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ చైతన్యం మరియు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిథ్వీరాజ్ గారు సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు సుమారు 105 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన అర్జీల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు



తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కానరాని ఆర్టీసీ బస్సు

**గత వారం రోజులుగా నిలిపివేసిన అధికారులు.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**



తెలంగాణ ఆర్టీసీకి ఆదాయాన్ని సమకూర్చే రహదారులలో బస్సుల సౌకర్యం నిలిచిపోవడంతో మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండలం ఏజెన్సీ గ్రామాల ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు... వీరి ఇబ్బందులను... క్యాష్ గా ఎంచుకుంటున్న ప్రైవేట్ వాహన దారులు...మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలలోని 110 గ్రామాలకు గత వారం రోజులుగా ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు అక్టోబర్ 29 నుండి మొంథా ప్రభావంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. దీంతో రెండు మండలాల ప్రధాన రహదారులపై ఉన్న కల్వర్టులు దెబ్బ తినడంతో బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు. దీంతో ఈ గ్రామాల ప్రజలు అత్యవసర పనుల మీద వెళ్లాలన్నా ఇతరు ఏ పనుల మీద వెళ్లాలని... ప్రైవేట్ వాహనాల ఆశ్రయిస్తే దీన్ని అలుసుగా చూసుకొని ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి....కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ బస్తీ దావఖానలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణ కోర్స్ ఇన్స్టిట్యూట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జన శిక్షణల ద్వారా ఉపాధి మార్గాలను



ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లపుడు అందిస్తానని హామీ ఇచ్చారు. బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి, ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న రెడ్డి, వహీద్, టీచర్ ఇర్ఫాన, తన్వీర్ బేగం, మహేందర్ సింగ్, జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్, జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 32 దరఖాస్తులు

**జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**



సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యనుండి అంగన్వాడి పిల్లలను రక్షించండి.

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**

అంగన్వాడి పిల్లలు డ్రైనేజి సమస్య వలన ఇబ్బందులు పడుతూ అనారోగ్యపాలవుతున్నారని సోమవారం నాడు గజ్వేల్ మండల్ కొడకండ్ల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వ అధికారులకు ఈ సమస్య నండి పసిపిల్లలను రక్షించాలని కొరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొడకండ్ల గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాలుండగా మెదటి అంగన్వాడి టీచర్ వెకన్సి ఉన్నది. అక్కడి పిల్లలను మూడవ సెంటర్ పంపివ్వడం జరుగుతుంది. అంగన్వాడి కేంద్రం చుట్టు డ్రైనేజి పారటం వలన అంగన్వాడి స్కూలు గోడ పగిలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందొళన మద్య ఉంటున్నారు పిల్లలు. డ్రైనేజి పారటం వలన ఈగలు,దోమలు,పందులు సైతం వస్తూండటం వలన తరుచు పిల్లలు



అనారోగ్యాపాలవుతున్నారన్నారు. మిషిన్ భగిరత పైప్ లైన్ లేకపొవడం వలన స్వచ్ఛమైన నీరు పిల్లలకు అందడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని కొరారు.

# పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలోని పత్తి రైతులు తమ పంటను విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రారంభిస్తున్నారనే తెలియజేసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్కెటింగ్, సీసీఐ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల సమ్మెతో రైతులందరూ ఇబ్బంది పడే అవకాశం ఉందని, మిల్లుల యజమానులు సమ్మెను విరమించుకోవాలని సూచించారు.

సమ్మె కారణంగా, రైతులెవరికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ, సిసిఐ అధికారులను ఆమె ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 04**

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించేందుకు చేవె ళ్ల ప్రభుత్వ హాస్పిటల్‌కు hb మరికాసేపట్లో చేరుకోనున్న హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, వైద్య విధాన పరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ కుమార్ ఉస్మానియాలో క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు సీనియర్ ప్రొఫెసర్లతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం..మంత్రి సూచనలతో ఉస్మానియా చేరుకున్న మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్ మృతుల పోస్ట్‌మార్టమ్ కోసం గాంధీ, ఉస్మానియా నుంచి ఫోరెన్సిక్ నిపుణులతో బృందాల ఏర్పాటు మృతుల కుటుంబ సభ్యులకు ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా మృతదేహాలను అందించేందుకు చర్యలు చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించేందుకు చేవెళ్ల హాస్పిటల్‌కు బయల్దేరిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గార చేవెళ్ల సీహెచ్‌సీలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన మంత్రి వీలైనంత త్వరగా పోస్ట్‌మార్టమ్ ప్రక్రియ పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు మృతదేహాలను



అప్పగించాలని డాక్టర్లను ఆదేశించిన మంత్రి పీఎంఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

# రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 04
మండల పరిధిలోని గుండాలపాడు బీటీ రోడ్డు 2023 - 24 సంవత్సరంలో మంజూరైన గుండాలపాడు బీటీ రోడ్డుకు, ఫారెస్ట్ అనుమతులు ఇప్పించి వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు పాత గుండాలపాడు గ్రామ పంచాయతీ లోని 7 గ్రామాల ఆదివాసీలతో ధర్నా నిర్వహించి, ఐటీడీఏ పీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరు కిషోర్ లు మాట్లాడుతూ, ములకలపల్లి మండలం, పాత గుండాలపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల 1) పాత గుండాలపాడు 2) కొత్త గుండాలపాడు 3) పాల వాగు 4) ఒర్రె గుంపు 5) పగడాల వెంకన్న నగర్ 6) చలమన్న నగర్ 7) చింతలపాడు గ్రామాల గిరిజన (ఆదివాసీల)నులు 7 గ్రామాలలో నివసించుచున్న వారంతా గిరిజనులే నని, ఆ గ్రామాల్లో వేరే కులం వాళ్ళు ఎవరు లేరని అన్నారు. ఆ గ్రామాల ఆదివాసీలు, నిత్యం వందల మంది, మండల కేంద్రం ములకలపల్లి కి, ఐటిడిఏ భద్రాచలం కు, జిల్లా కేంద్రం కొత్తగూడెంలకు అధికారులను కలవడానికి, తదితర అవసరాలకు కొరకు వెళ్లాలంటే, 7 గ్రామాల నుండి 10 కిలో మీటర్లు కాలినడకన, నడిచి రాజీవ్ నగర్ బిటి రోడ్ కు చేరి అక్కడ ఆటోలు ఎక్కి వెళు న్నారని అన్నారు. ఆ గ్రామాలకు ఆటోలు, అంబులెన్సు కూడా వెళ్లదని, కావున వారి బాధలు వారికే తెలుసునని, వారి గ్రామాలకు రహదారి సౌకర్యం లేక, గత అనేక సంవత్సరముల నుండి ప్రభుత్వానికి విన్నవించగా, 2023 - 24 సంవత్సరములో ములకలపల్లి మండలం, తిమ్మంపేట గ్రామపంచాయితీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు నుండి పాత గుండాలపాడు మీదుగా కొత్త గుండాలపాడు గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు చేసినారని, ఈ సంవత్సరం రాజీవ్ నగర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గుండాలపాడు వైపు రెవెన్యూ పరిధి వరకు, అట్లాగే గుండాలపాడులో కూడా రెవెన్యూ పరిధి వరకు బీటీ రోడ్డు పూర్తి చేసినారు. కానీ రాజీవ్ నగర్ గ్రామ రెవిన్యూ పరిధి నుండి గుండాలపాడు రెవెన్యూ పరిధి వరకు మధ్యలో సుమారు 6 కిలో మీటర్లు వరకు ఉన్న రోడ్ ఫారెస్ట్ ఏరియా ఉన్నందున, ఫారెస్ట్ అనుమతులు లేవని రోడ్డు నిర్మాణం ఆపివేసినారు. అందువలన 7 గ్రామాల గిరిజను (ఆదివాసీ) లము, నిత్యం ప్రయాణించటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం చేయడానికి కొత్తగా అడవి నరకవలసిన అవసరం లేదని, ప్రభుత్వ రెవిన్యూ రికార్డుల ప్రకారం రాజీవ్ నగర్ గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గుండాలపాడు వరకు నక్ష (మ్యాప్) ఆధారంగా రోడ్డు ఉన్నదని, అట్టి రోడ్డుకు గతంలో ఐటీడీఏ భద్రాచలం వారి ద్వారా మెటల్ రోడ్డు కూడా వేసి యున్నదని అన్నారు. కనుక ఇప్పటికైనా మంజూరు అయినా గుండాలపాడు బి టి రోడ్ కు, ఫారెస్ట్ అనుమతులు ఇప్పించి వెంటనే బీటీ రోడ్డును నిర్మించి మాకు రహదారి సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని, లేనిచో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్ని పెద్ద ఎత్తున కదిలించి ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు కారం వెంకటేశ్వర్లు,వెలకం చలమన్న,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు నూపా సరోజిని,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పగడాల వెంకన్న నగర్ గ్రామ నాయకులు పోడియం రవి, పాత గుండాలపాడు గ్రామ నాయకులు సున్నం శంకర్, చలమన్న నగర్ గ్రామ నాయకులు సోయం రాము, వెలకం వెంకటేష్, కుర్సం ముకేశ్, కనితి రాము, చింతలపాడు గ్రామ నాయకులు మడివి సునీల్, ముసకి హేమంత్, ఒర్రె గుంపు గ్రామ నాయకులు రవి, పాలవాగు గ్రామ నాయకులు పద్దం ముకేశ్ పాల్గొన్నారు.




## ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ బ్లాక్ కావడంతో అవస్థలు



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బ్లాక్ కావడంతో ప్రజ్ఞాపూర్ నుండి జగదేవపూర్ రోడ్డు వెళ్లే మెయిన్ రోడ్డులో అలాగే సెయింట్ మేరీ విద్యానికేతన్ హై స్కూల్ పరిసరాల్లో మురుగునీరు ప్రవహిస్తూ ఇటు ప్రజలకు మరియు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నది ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరమ్మతు చేయాలని, అందులోనికి వెళ్ళవలసిన మురుగునీరు సెయింట్ మేరీస్ హై స్కూల్ నుండి గృహ సముదాయల మధ్య నుండి ప్రవహిస్తూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ ఇటు ప్రజలకు మరియు పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని, వర్షాకాలం మరింత ఇబ్బందిగా మారిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజల హృదయాల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతోంది : ఎమ్మెల్యే జారే



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల హృదయాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ మీదే విశ్వాసం ఉందన్నారు. ప్రజల అభీష్టం కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉందన్నారు. అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి అందించిన సేవలు ఈ ఎన్నికల్లో ఉత్తమ ఫలిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం నాణ్యత పై అధికారుల పర్యవేక్షణ



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పనుల నిర్మాణంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. పనులలో భాగంగా బేస్ మెంట్ స్థాయిలో స్లాబ్ వేయడం పూర్తయింది. పనులు నాణ్యతతో సాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. పురోగతి వివరాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బింగి రామకృష్ణ తెలిపారు. నిర్మాణాల వేగాన్ని స్థానిక ప్రజలు మెచ్చుకుంటున్నారు.

## జన్మదిన సందర్భంగా జడ్పీపిహెచ్ స్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన వాసు వరగాని



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని జన్మదిన సందర్భంగా ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులక కావలసిన విద్యా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా అనవసరమైన ఖర్చులు పెట్టకుండా ఇలాంటి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి వారి చదువుకు కావాల్సిన పరికరాలను అందజేయడం చాలా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వరగాని వాసు మాట్లాడుతూ నేను ప్రతి జన్మదిన సందర్భంగా ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ఉంటానని అందులో భాగంగా ఈ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సేవ చేసుకునే భాగ్యం కలిగిందని తెలిపారు. నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని ,విద్యార్థులు వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అసమర్థతపై ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా..?

- పక్కా ప్రణాళికతోటే బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి
- మాజీ ఎంపీపీ సున్నం లలిత



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా, బిఆర్ఎస్ గద్దెను ధ్వంసం చేసి, కార్యాలయ భవనం మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాల తీరును బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి, ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గుండాలు ప్రవర్తించిన తీరును త్రీవంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, అన్నపురెడ్డిపల్లి మండల మాజీ ఎంపీపీ సున్నం లలిత అన్నారు. ఈ సందర్భంగా సున్నం లలిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వంకొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజుల క్రితం రోడ్లు అద్వానంగా ఉన్నాయని డిఎం ఎఫ్ టి నిధులు ఏమైనాయని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రశ్నించడంతో ఆదివారం కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ కార్యాలయం పై, బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేశారని ఆమె ఆరోపించారు. ఇలాంటి దాడులు చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు.

# గవర కులస్తుల కార్తీకమాస వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి అశోక గార్డెన్ లో గవర కులస్తుల కార్తీకమాస వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం గవర కులస్తుల అధ్యక్షుడు దాడి శ్రీనివాస్ విజయ క్యాటరింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు మాజీ జడ్జి ఏ .వి . సూరి అప్పారావు, ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర కుటుంబ సభ్యులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమందరము ప్రతి కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే వనభోజన కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని దీని వలన మన కుటుంబ సభ్యులు మన కులస్తులు అందరూ ఒక చోటికి చేరడంతో ఒకరికొకరి పరిచయాలు ఏర్పడతాయని తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఉంటే ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలుసుకోవచ్చని వాటిని అందరం కలిసి పరిష్కరించే విధంగా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ గవర సేవా సంఘం ఉపాధ్యక్షులు బుద్ధ రమణ బాబు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మళ్ల గణేష్,పాలమరశెట్టి సత్యనారాయణ,పాలమరశెట్టి రాజేష్ బాబు, అధికార ప్రతినిధులు బుద్ధ దేవేందర్ కుమార్,పాలమరశెట్టి శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి బొడ్డేటి యశోదకృష్ణ, కోశాధికారి పాలమరశెట్టి గణేష్, కార్యవర్గ సభ్యులు బుద్ధ మురళి తాతయ్య, అధికార ప్రతినిధి లు ఆళ్ల నవీన్ కుమార్, కాంద్రేగుల గోవిందరావు,పాలమరశెట్టి అప్పలరాజు, బొడ్డేటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి..
# భేరి రామచంద్ర యాదవ్



మేకార్తి దినపత్రిక నవంబర్ 04
తాండూర్ నుంచి హైదరాబాదుకు వెళ్తున్న బస్సు చేవెళ్ల మిర్జాపూర్ ఆర్టీసీ బస్సు టిప్పర్ ఘోర రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలను బలికున్నాయి. ఈ ప్రమాదానికి బాధ్యులు ఎవరో తేల్చి చెప్పాలని పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వికారాబాద్ నుండి హైదరాబాద్ అప్పా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ కార్యక్రమం వెంటనే చేపట్టాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు గత ప్రభుత్వంగానే ఈ ప్రభుత్వం గానీ ఈ రోడ్లని పట్టించుకోవడం లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో రోడ్డు ప్రమాదాలకు ఆలూరు ప్రాంతంలో జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి ఆ బాధ నుండి కోలుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. ఆ కుటుంబ సభ్యులు మరి ఈరోజు ఈ దుర్ఘటన విషాదకరణం ఆవేదన తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు దీనికి పూర్తి బాధ్యత వహించాలని కోర్టులు చొరవ తీసుకుని వెంటనే ఈ రహదారులు విస్తరణ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎంతోమంది వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిత్యం వయసున్న ప్రజాప్రతినిధులు ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం రోడ్డు ప్రమాదాలు నివారించేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.

# జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అహంకారానికి చెక్ పెట్టాలి..కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 04

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా షేక్ పేట్ డివిజన్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కీ మద్దతుగా నిర్వహించిన మహా పాదయాత్ర లో రామగుండం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కందుల సంధ్యా రాణి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ , జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ ముకేష్ గౌడ్ ,నాంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ కేశవ్ తో కలిసి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఆప్యాయత పలంకరింపులతో ప్రజలు ఘనస్వాగతం పలకగా వారి సమస్యలు తెలుసుకుంటూ,కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరిస్తూ పాదయాత్ర సాగింది.జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పట్టకుండా కేవలం అవకాశవాద రాజకీయాలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎలా మజ్లిస్ నాయకత్వానికి సాగిలా పడుతున్నారో వివరించాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనీ కూడా చేయలేదనీ అన్నారు, ఆరు గ్యారెంటీ లు అని గద్దెనెక్కిన కాంగ్రెస్ ను గద్దె దించాలని ప్రజలను కోరారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ది కూడా అదే పరిస్థితి అని ఆరోపించారు.హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చి వేసి నానా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. తులం బంగారం అని గ్యారంటీ కార్డులు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా,ప్రజల మెడలో ఉన్న గొలుసు కూడా లాక్కుంటున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి భార్యకు ఉచితం ఇచ్చి, భర్త నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కి పదవి ఇచ్చింది ప్రజల కానీ ఆయన ప్రజా సేవను మరిచి రాజులా ఫీలవుతున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ అహంకారానికి చెక్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారు, పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో బలహీన వర్గాలపై జులుం చూపిస్తున్నారు.ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు అన్ని అన్నారు.420 హామీలు ఇచ్చి మోసం చేశారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్లు కాగితాలకే పరిమితమయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రజల సొమ్మును ధర్మకర్త సొత్తుగా భావిస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు. ఈసారి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ మోసాలకు గట్టి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎలప్పుడూ సిద్ధంగా ఉండే బీజేపీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాను.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వరలక్ష్మి ధీరజ్,తిరుపతి, రంగస్వామి , ప్రసాద్, మురుగ,రాజు, యాదయ్య, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ ముఖ్య సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు , స్థానిక నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 11 నెలలుగా అందుబాటులోలేని మహతి ఆడిటోరియం.

- కోట్లు పెట్టి కట్టిన భవనాన్ని కొనసాగించలేకపోతున్న అధికారులు.
- ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ.
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.




మేకార్తి దినపత్రిక నవంబర్ 04

గత ప్రభుత్వం హైద్రాబాద్ లోని లలిత కళాతోరణం, రవీంద్రభారతి మాదిరిగా గజ్వేల్ పట్టణంలో అత్యాధునిక కట్టడాలతో 2019 లో నిర్మించిన ఆడిటోరియం గత 11 నెలలుగా నిరుపయోగంగా, చెత్తా చెదారంతో ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్న మహతి ఆడిటోరియాన్ని వెంటనే పున:ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి సోమవారం నాడు మహతి ఆడిటోరియం దగ్గర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సంసర్భంగా పొన్నాల కుమార్,ఏగొండ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019 సంవత్సరంలో 19.47 కోట్ల రూపాయలతో 2 ఎకరాల విస్తీర్ణంలో 1100 మంది కూర్చునే విధంగా విశాలవంతమైన హాల్,200 మంది కూర్చునే విధంగా మిని హాల్ ను వివాహాలు, ప్రభుత్వ, కార్పోరేట్ ఈవెంట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటికీ అనుకూలంగా నిర్మించబడిందన్నారు.ఈ మహతి ఆడిటోరియం ను లిజ్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రతినెల 1,80,000 రూపాయల అదాయం కుడా వస్తుందేదన్నారు.గత 11 నెలలుగా ఆడిటోరియం

## ప్రజా ప్రభుత్వం కోసం నవీన్ యాదవ్ ని గెలిపించాలి..

# డా. సత్యం శ్రీరంగం.

" అభివృద్ధి కోసం మా ముఖ్యమంత్రి, మంత్రులు అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం మంత్రి జూపల్లి కృష్ణారావు. "

" ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే మంత్రి జూపల్లి కృష్ణారావు. "

" అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. "

మేకార్తి దినపత్రిక నవంబర్ 04

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన తెలంగాణ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

- పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 04

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ మరియు బేస్ బాల్ సెలక్షన్ పోటీలలో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.సాఫ్ట్ బాల్ విభాగంలో అండర్ 17 వయో విభాగంలో ఇ.హర్షవర్ధన్, అండర్ 14 విభాగంలో ధర్మ నాయక్, బి. రిత్విక్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.అదే విధంగా బేస్ బాల్ విభాగంలో అండర్ 14 విభాగంలో ప్రవీణ్, అండర్ 17 విభాగంలో జశ్వంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి తిరుపతి, పి.ఇ.టి రాకేష్, పి.డి నాగార్జున విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు.



# టీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని ధ్వజమెత్తారు..బండి రమేష్

మేకార్తి దినపత్రిక నవంబర్ 04





జూబ్లీహిల్స్ ఓపెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత టిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధుర నగర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తిని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్ ,మేకల రమేష్, కుక్కల రమేష్ ,సతీష్ గౌడ్ ప్రవీణ్ కుమార్ , మోయునుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు , జమీర్ ,జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీ సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ ప్రభుదాస్

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు పరిష్కార దిశగా అడుగులు..

మేకార్తి దినపత్రిక నవంబర్ 04



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు,సీసీ రోడ్డు నిర్మాణాలకు సంబందించి స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బిఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డులకు సంబంధించి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్, చంద్రశేఖర్, ప్రసాద్, రాజమల్లు, రాజలింగం, కాలనీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రామకోటి రామరాజు

మేకార్తి దినపత్రిక నవంబర్ 04



సోమవారం నాడు రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల సమీపంలో మీర్జాగూడ హైవేపై ఆర్టీసీ బస్సు మరియు టిప్పర్ లారీ ఢీకొని జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ దుర్ఘటనలో బాధితులకు తక్షణ సహాయం, వైద్యసేవలు మరియు అవసరమైన సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గుడి నిర్మాణానికి చేయూత

మేకార్తి దినపత్రిక నవంబర్ 04



మండల కేంద్రమైన ములుగులో పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాలను నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి ములుగుకు చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్ విరాళంగా 15 వేలు అందజేశారు. వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాజీద్ పాషా 11 వేలు గుడి నిర్మాణానికి విరాళం అందజేశారు. కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు కామునికంతల రాములు, తాడెం రమేష్, ఆశగల మల్లేష్, గ్రామ పెద్దలు స్వామయ్య, చంద్రయ్య, నర్సయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్ బాబు మేనకోడలు తెరంగేట్రం

నటశేఖర కృష్ణ నట వారసుడిగా పరిచయమైన మహేశ్‌బాబు ప్రస్తుతం టాలీవుడ్ సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న విషయం విదితమే. త్వరలో ఆయన కుటుంబం నుంచి మరో స్టార్ రానున్నది. తానెవరో కాదు. మంజుల ఘట్టమనేని గారాలపట్టి, సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, మహేశ్‌బాబు మేనకోడలు అయిన జాన్వీ ఘట్టమనేని. ఇటీవల వెలుగు చూసిన జాన్వీ ఫొటోలకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన వస్తున్నది. త్వరలో తెరపై కనిపించనున్న అత్యంత అందమైన అమ్మాయిగా ఇండస్ట్రీ వర్గాలు ఆమెను కొనియాడుతున్నాయి. అందం, అభినయంతో పాటు పెయింటింగ్, డ్యాన్స్, ఫిట్‌నెస్, డ్రైవింగ్, గేమింగ్ ఇలా పలు రంగాల్లో ప్రతిభ కనపరుస్తున్నారు జాన్వీ. అందం, ప్రతిభ, వారసత్వ మేలు కలయికగా జాన్వీని పలువురు అభివర్ణిస్తున్నారు. నిజానికి జాన్వీ తల్లిగారైన ఘట్టమనేని మంజుల ఒకప్పుడు హీరోయిన్ కావాల్సింది. కానీ కృష్ణ అభిమానులు అందుకు అంగీకరించలేదు. ఈ విషయంపై మంజుల మాట్లాడుతూ 'నన్ను అడ్డుకున్న వారే ఇప్పుడు జాన్వీ రాక కోసం ప్రార్థిస్తున్నారు. జాన్వీ చిరునవ్వు నా ప్రార్థనలకు సమాధానం' అన్నారు. తన తల్లి దర్శకత్వం వహించిన 'మనసుకు నచ్చింది' సినిమా ద్వారా పదేళ్ల వయసులోనే కెమెరా ముందుకొచ్చిన జాన్వీ.. తన సహజమైన నటనతో అందర్నీ ఆకట్టుకున్నది. త్వరలో ఈ ఘట్టమనేని అందం కథానాయికగా పరిచయం కానున్నది. దానికి సంబంధించిన వివరాలు త్వరలోనే వెలుగు చూడనున్నాయి.


# కొత్త సినిమాకు గ్రీన్‌సిగ్నల్?



'కాంతార' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి. స్వీయ దర్శకత్వంలో ఆయన నటించిన 'కాంతార: చాప్టర్1' చిత్రం దేశవ్యాప్తంగా 800కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో రిషబ్‌శెట్టి నటించే తాజా సినిమాల అప్‌డేట్స్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్'లో రిషబ్‌శెట్టి కథానాయకుడిగా నటించబోతున్న విషయం తెలిసిందే. జనవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఇదిలావుండగా.. రిషబ్‌శెట్టి మరో తెలుగు సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారని, పీరియాడిక్ కథాంశమిదని, దీనికి 'ఆకాశవాణి' ఫేమ్ అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించే అవకాశముందని ఫిల్మ్‌నగర్ టాక్.

# మహారాష్ట్ర సరిహద్దుల్లో

**అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. కీర్తి సురేశ్ ఇందులో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ తీర ప్రాంతంలో జరుగుతున్నది. ఈ తొలి షెడ్యూల్‌లో విజయ్, కీర్తీ సురేశ్‌లపై రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇందులో హీరోహీరోయిన్ల పాత్రలు కూడా నువ్వా-నేనా అనేలా ఉంటాయట. విజయ్ దేవరకొండ ఇందులో రౌడీ తరహా పాత్ర పోషిస్తుంటే, రౌడీ రాణిలా కీర్తి సురేశ్ పాత్ర ఉంటుందట. వీరిద్దరి మధ్య సాగే ప్రేమ సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తున్నది. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. వివేక్ ఓబెరాయ్, సముద్రఖని ఇందులో ఇతర పాత్రధారులు. మహారాష్ట్ర సరిహద్దుల్లో అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. కీర్తి సురేశ్ ఇందులో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.**





# నవ్వించే స్పై డ్రామా
# చైనా పీస్

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా రూపొందుతున్న స్పై డ్రామా 'చైనా పీస్'. అక్కి విశ్వనాథరెడ్డి దర్శకుడు. మూన్ లైట్ డ్రీమ్స్ సంస్థ నిర్మిస్తున్నది. యూనిక్ కాన్సెప్ట్‌తో, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమాలో హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, గులాసీ, రఘుబాబు, రంగస్థలం మహేశ్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సురేశ్ గరుతు, సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.



# ఇది పక్కా తెలంగాణ సినిమా

'ఖమ్మం, వరంగల్ మధ్య జరిగిన ఓ సంఘటన ఆధారంగా దర్శకుడు ఈ కథ రాసుకున్నాడు. ప్రేమతో కూడిన విషాదభరితమైన ఈ సంఘటన ఆ ఊరిలోనే సమాధి అయింది' అన్నారు దర్శకుడు వేణు ఊడుగుల. ఆయన ఓ నిర్మాతగా ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్‌తో కలిసి తెరకెక్కించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. సాయిలు కంపాటి దర్శకుడు. నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు ఎమోషనల్ ఫీల్‌తో బయటకొస్తారని బన్నీ వాసు అన్నారు. ఇది పక్కా తెలంగాణ ప్రేమకథా చిత్రమని, ఇక్కడి స్థానికత, ప్రజల జీవితాలను ఆవిష్కరిస్తుందని నటుడు చైతు జొన్నలగడ్డ తెలిపారు. సింగిల్ నరేషన్‌లో వేణు ఊడుగుల ఈ కథకు ఓకే చెప్పారని దర్శకుడు సాయిలు కంపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వంశీ నందిపాటి, ఈటీవీ విన్ నితిన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరో తెలుగు దర్శకుడితో?

తమిళ అగ్ర హీరో సూర్య తెలుగు సినిమాలపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయన వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. దీని తర్వాత మరో తెలుగు దర్శకుడి కథకు కూడా సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఆ దర్శకుడెవరో కాదు, బ్లాక్‌బస్టర్ 'గీతగోవిందం' దర్శకుడు పరశురామ్. ఇటీవలే సూర్యకు పరశురామ్ ఓ కథ వినిపించారట. సూర్యకు కూడా కథ బాగా నచ్చడంతో నటించేందుకు ఓకే చెప్పారట. ఈ చిత్రాన్ని దిల్‌రాజు నిర్మిస్తారని సమాచారం. ఇదిలావుంటే, వెంకీ అట్లూరి సినిమా తర్వాత ఓ తమిళ సినిమాకు కమిటయ్యారు సూర్య. ఆ సినిమా తర్వాత పరశురామ్ సినిమా చేయాలని సూర్య భావిస్తున్నారట. అయితే.. పరశురామ్ మాత్రం వెంకీ సినిమా వెంటనే తన సినిమా చేయాలని పట్టుబడుతున్నాడని తెలుస్తున్నది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com